ప్రజాశక్తి

శనివారం 4 జనవరి 2025 | 5 | అనంతపురం

కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

బాలికల స్వీయాభివృద్ధికి చేయూత

- మిషన్ శక్తి, కిశోరి వికాసంలో కార్యక్రమాలు
- జిల్లాలో 100 పాఠశాలల్లో అమలు
- కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

బాలికల స్వీయాభివృద్ధి సాధించే దిశగా జిల్లాలో మిషన్ శక్తి, కిశోరి వికాసం ద్వారా జిల్లాలో 100 పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ తెలియజేశారు. బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు సాంఘిక సంక్షేమ పాఠశాలలో మిషన్ శక్తి, కిశోరి వికాసంలో భాగంగా అనంత బాలికల రక్షణ నైపుణ్యాలు, సెల్ఫ్ అవేర్నెస్, మానసిక సాధికారత తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, ఆర్డీటీ డైరెక్టర్ విశాల ఫెర్రర్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 100 పాఠశాలల్లో సుమారు 50 వేలమంది బాలికల స్వీయ రక్షణ నైపుణ్యాలు, సెల్ఫ్ అవేర్నెస్, మానసిక సాధికారత, ఓవరాల్ డెవలప్మెంట్ అంశాలపై అవగాహన, శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఒక మంచి పనిని ప్రారంభించాలనే ఉద్దేశం, ఆలోచనతో మిషన్ శక్తి, కిశోరి వికాసంలో భాగంగా బాలికల 'స్వీయ బలోపేతం'ను ప్రారంభించామన్నారు. ఆరోగ్యపరమైన, మానసిక, శారీరక ఇతర విషయాల వల్ల కొందరు విద్యార్థులు పలు అంశాలలో వెనకబడి ఉండొచ్చన్నారు. అలాంటి వారందరి కోసం ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో పూర్తి చేసే విధంగా సంబంధిత అధికారులు చూడాలన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న మాట్లాడుతూ బాలికల్లో 10 నుంచి 18 సంవత్సరాల వరకు వచ్చే టీనేజ్ సమస్యలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని ప్రతి మండలాలలో నిర్వహించే విధంగా షెడ్యూల్ తయారు చేసి ఇందుకు నాలుగు రిసోర్స్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. వీరవాహిని, బలప్రభ, సురసేన, శక్తిసేన పేర్లతో ఈ బృందాలు పని చేస్తాయన్నారు. 30 రోజుల ప్రణాళికతో 100 విద్యాసంస్థల్లో 50 వేల మంది బాలికలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆర్డీటీ డైరెక్టర్ విశాల ఫెర్రర్ మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో ముందుండే విధంగా సూపర్ గర్ల్స్, స్వయం రక్షణ నైపుణ్యాలు, సెల్ఫ్ అవేర్నెస్, మానసిక సాధికారత, ఓవరాల్ డెవలప్మెంట్ అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వీటి కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం మిషన్ శక్తి, మిషన్ వికాసం పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ఏపీడీ వనజా అక్కమ్మ, బిసి వెల్ఫేర్ డిడి కుష్బు కొఠారి, ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ఐఒ వెంకటరమణ నాయక్, సాంఘిక సంక్షేమ శాఖ జెడి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి, ఐసీడీఎస్ సిడిపిఒ శ్రీదేవి, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

కూటమిలో కుంపటి..!



- బిజెపిపై జెసిపిఆర్ ఆరోపణలు
- బస్సులు తగులబెట్టారంటూ ఫైర్
- ప్రతిగా స్పందించిన బిజెపి నాయకులు
- ఇరువురి మధ్య రాజుకుంటున్న వివాదం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

కూటమి నేతల మధ్య కుంపటి రాజుకుంది. తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే జెసి.ప్రభాకర్‌రెడ్డి, బిజెపి నేతల మధ్య రెండు రోజులుగా మాటల యుద్ధం నడుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో సీజ్ చేసి అనంతపురం నగరంలో ఉంచిన జెసి దివాకర్ ట్రావెల్స్ బస్సులు గురువారం అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ఘటనకు కారణం ప్రమాదం కాదని, బిజెపి నాయకులే చేయించారంటూ జెసి.ప్రభాకర్‌రెడ్డి గురువారం రాత్రి ఓ వీడియోను విడుదల చేశారు. 'వైసిపి ప్రభుత్వ హయాంలోనే నయం, బస్సులను సీజ్ మాత్రమే చేశారు. ఇప్పుడు బిజెపి వాళ్లు ఏకంగా తగులబెట్టారు.' అంటూ ఆ వీడిలో ఘాటుగా ఆరోపించారు. జెసిపిఆర్ వ్యాఖ్యలపై శుక్రవారం నాడు బిజెపి నాయకులు స్పందించారు. వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, బిజెపి అనంతపురం జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు ప్రతి విమర్శలు చేశారు. 'ఎవరైనా మాట్లాడేప్పుడు కంట్రోల్ ఉండాలి' అంటూ ప్రభాకర్‌రెడ్డిని ఉద్దేశించి మాట్లాడారు. ఇలా జెసి ప్రభాకర్‌రెడ్డి, బిజెపి నాయకుల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది.

వివాదానికి కారణం ఏమిటి..?

జెసి.ప్రభాకర్‌రెడ్డికి, బిజెపి నేతల మధ్య వివాదం వెనుక కారణాలేమిటన్న చర్చ ఇప్పుడు జిల్లాలో నడుస్తోంది. గత కొంత కాలంగా ఈ రకమైన వివాదం నడుస్తూనే ఉంది. ముందుగా ఆర్టీపీపీ నుంచి సిమెంట్ పరిశ్రమకు ఫ్లైయాస్ రవాణా విషయంలో జమ్మలమడుగు బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డికి, జెసి.ప్రభాకర్‌రెడ్డికి మధ్య వివాదం నడిచింది. పరస్పరం ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. ఈ విషయంలో ప్రభాకర్‌రెడ్డి కాస్త వెనక్కు తగ్గి అల్ట్రాటెక్ సిమెంటు యాజమాన్యానికి మీడియా సమావేశం పెట్టి క్షమాపణ చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. ఇదే తరహాలో పుట్టపర్తిలో ఒక కాంట్రాక్టు విషయంలో బిజెపి నేతలకు ఆయనకు మధ్య పోటీ నెలకొన్నట్టు సమాచరం. ఈ విషయంలోనూ ముఖ్య నేతకు ఆయనకు మధ్య తేడాలొచ్చాయని ప్రచారం నడుస్తోంది. ఈ క్రమంలోనే నూతన సంవత్సర వేడుకలను తాడిపత్రి పట్టణంలో జెసి ప్రభాకర్‌రెడ్డి నిర్వహిస్తుండగా వాటిపై పలు ఆరోపణలు చేస్తూ హైదరాబాద్‌కు చెందిన బిజెపి మహిళా నేతలు విమర్శలు చేశారు. ఇది జరిగిన మరుసటి రోజే అనంతపురం నగరంలో జెసి.ప్రభాకర్‌రెడ్డికి సంబంధించిన బస్సు దగ్ధమైంది. విద్యుత్ వైర్లు తెగిపడి ఈ ప్రమాదం జరిగిందని గురువారం ప్రచారం జరిగింది. తన బస్సులను బిజెపి నేతలే తగలబెట్టారు అనేలా ప్రభాకర్‌రెడ్డి గురువారం రాత్రి ఓ వీడియోని విడుదల చేస్తూ ఆరోపణలు చేశారు. పనిలో పనిగా వైఎస్.జగన్మోహన్‌రెడ్డినే మేలని అతను బస్సులు సీజ్ మాత్రమే చేశారు.. వీళ్లు ఏకంగా బస్సులను కాల్చేశారు అని ఆరోపించారు. ఈ ఆరోపణలు ఇప్పుడు జిల్లాలో పెద్ద దుమారం రేపుతున్నాయి. బిజెపి నేతలు మాత్రం ఆయన కంట్రోల్‌లో ఉండి మాట్లాడితే మంచిదంటూ ప్రభాకర్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. ఇద్దరు మహిళా బిజెపి నాయకుల పట్ల ఆయన మాట్లాడిన తీరు సరైంది కాదని వ్యాఖ్యానించారు. ఇలా టిడిపి, బిజెపి కూటమి నేతల మధ్య వివాదాలు పెరుగుతుండటం జిల్లా రాజకీయల్లో చర్చనీయాంశం అయ్యింది. భవిష్యత్తులో ఇవి ఏ మలుపు తీసుకుంటాయో వేచి చూడాల్సి ఉంది.

ఆలోచనలతోనే కొత్త ఆవిష్కరణలు

- విజ్ఞానంతో మేధస్సును పెంచుకోవాలి
- విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి
- జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్

జిల్లా విద్యావైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

ప్రజాశక్తి-రాప్తాడు

విద్యార్థులు మెదడుకు పని చెప్పి మేధస్సుతో ఆలోచనలు చేస్తే సరికొత్త ఆవిష్కరణలు ఆవిష్కృతం అవుతాయని ప్రజాప్రతినిధులు, అధికారులు తెలియజేశారు. జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన-2025ను శుక్రవారం మధ్యాహ్నం రాప్తాడు ఏపీ మోడల్ స్కూల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు విజయం వెంట పరుగులు తీయాలన్నారు. విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనే విద్యార్థులు స్వతంత్రంగా ఆలోచించి ప్రాజెక్టులను రూపకల్పన చేసి నైపుణ్యాన్ని ప్రదర్శించడం భవిష్యత్తులో ఎంతో మేలు చేస్తుందన్నారు. అంతర్జాలం, ఇతర మార్గాలలో వారు ఎంచుకున్న అంశంపై ప్రాజెక్టులను రూపకల్పన చేయడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. ఇలాంటి వాటికి విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రోత్సహించడం ప్రశంసనీయమన్నారు. జిల్లా స్థాయిలోనే కాకుండా, రాష్ట్ర స్థాయిలో కూడా జిల్లా విద్యార్థులు బహుమతులు సాధించి, అవార్డులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆదర్శవంతమైన సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలన్నారు. కృషి, పట్టుదలతో చదువుకున్నప్పుడే వారు ఎంచుకున్న రంగంలో ముందుకు వెళ్లగలరన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ విద్యార్థులు గెలుపు, ఓటమిలను సమానంగా తీసుకుని ధీమాగా ముందుకు సాగాలన్నారు. విద్యార్థులకు వ్యవసాయం పట్ల ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని తెలిపారు. అప్పుడప్పుడు విద్యార్థులను వ్యవసాయ క్షేత్రాలకు తీసుకెళ్లేలా విజ్ఞాన యాత్రలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో గెలుపొందిన విద్యార్థులకు పరిటాల రవీంద్ర ట్రస్ట్ ద్వారా లక్ష రూపాయల విరాళాన్ని ఆమె ప్రకటించారు. అనంతరం జిల్లా స్థాయి పోటీల్లో ఎంపికైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, ఈ కార్యక్రమంలో డీఈవో ప్రసాద్ బాబు, రాప్తాడు సర్పంచి సాకే తిరుపాల్, ఎంపీడీవో విజయలక్ష్మి, తహశీల్దార్ విజయకుమారి, ఎంఈవో మల్లికార్జున, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పద్మజాదేవి, జిల్లా వైజ్ఞానిక అధికారి బాలమురళి, జ్యూరీ మెంబర్లు పిఎల్ఎన్.ప్రసాద్, రఘురాం, డిప్యూటీ డీఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

వసూళ్ల పర్వంలో మామూళ్ల గోల..!

- కార్పొరేషన్‌పై ముఖ్యనేత అనుచరగణం పెత్తనం
- నగరంలో అభివృద్ధి పనులపై నీలినీడలు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో వసూళ్ల పర్వంలో మామూళ్ల గోల సాగుతుందనే చర్చ ఉద్యోగ వర్గాల్లో బలంగా విన్పిస్తోంది. ప్రజాప్రతినిధులను సాకుగా చూపి పని జరగాలంటే వారి ముందస్తు అనుమతి ఉండాలని చెప్పటం అలవాటుగా మారింది. మున్సిపాల్టీ పౌర సేవలు పొందడానికి అవసరమైన అన్ని రుసుములు, చలానాలు చెల్లించినా ప్రజాప్రతినిధుల అనుమతి తీసుకోవాలని చెప్పటం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యనేత అనుచరగణం కార్పొరేషన్‌లోని అన్ని విభాగాల్లో వసూళ్ల పర్వం చేపట్టారనే విమర్శలు ఇటీవల బహిరంగంగానే వ్యక్తం అవుతున్నాయి. వివిధ విభాగాల్లో జరిగిన మార్పులు, చేర్పుల సైతం వారి కనుసన్నల్లోని జరుగుతున్నట్లు తెలుస్తోంది. సదరు నేతకు ముడుపులు అందిన తర్వాతే అధికారులకు ప్రాధాన్యతాపరమైన సీట్ల కేటాయింపు జరిగిందనే వాదనలు ఉన్నాయి. కార్యాలయం విధుల్లో భాగంగా నెలవారి మామూళ్ల కూడా ముట్ట చెప్పాల్సిన పరిస్థితి ఉందని ఉద్యోగ వర్గాలు చర్చించుకుంటున్నాయి. నెలవారి మామూళ్లు, పై అధికారుల వాటాలు ఇచ్చేందుకు కొందరు అధికారులు ప్రజల పనులు చేసేందుకు అడ్డదారుల్లో డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం.

టౌన్ ప్లానింగ్ విభాగంలో ముందస్తు భవన నిర్మాణ అనుమతులు పొందినప్పటికీ గృహ యజమానులకు నిర్మాణ సమయంలో ప్రజాప్రతినిధుల మామూళ్ల బెడద తప్పడం లేదు. వారికి కప్పం చెల్లించకుంటే భవన నిర్మాణ అనుమతులు ఉన్నా ఏదో ఒక సాకుతో పనులు జరగనివ్వకుండా అడ్డుపడుతున్నారు. తాజాగా మాజీ కార్పొరేటర్‌పై ఓ నేత దుర్భాషలాడిన ఘటన వెలుగు చూసింది. డివిజన్‌లో భవన నిర్మాణం మొదలుకుని అభివద్ధి పనులకు సైతం మామూళ్ల ముట్ట చెప్పనిదే పనులు జరగనివ్వడం లేదని నగర ప్రజలు వాపోతున్నారు. గతంలో ఒక ప్రథమ పౌరుడు కొళాయి డిపాజిట్ల కనెక్షన్లను తన సంబంధీకుల సహాయంతో స్వాహ చేసిన వైనం అప్పటి పాలకవర్గానికి చెడ్డ పేరు తీసుకువచ్చింది. దానిపై పాలకవర్గ సభ్యులే వ్యతిరేకిస్తూ కొళాయి డిపాజిట్ల స్వాహ పర్వాన్ని సాక్షాధారాలతో సహ బహిర్గతం చేశారు. ప్రస్తుతం అలాంటి చర్యలేవీ లేకపోగా అందిన కాడికి దోచుకుందామనే విధానంలో సభ్యులు వ్యవహరిస్తున్న తీరును ప్రజలు ఏవగించుకునే పరిస్థితి కన్పిస్తోంది. ప్రస్తుత పాలకవర్గంలో నెలకొన్న విభేదాలు ప్రత్యర్థి పార్టీకి అక్రమాల దారిని చూపిస్తుండడం గమనార్హం.

ముఖ్య నేత అనుచర వర్గం మున్సిపల్ కార్పొరేషన్‌లో అభివద్ధి పనుల టెండర్ల దాఖలులో తాము చెప్పిన వారే టెండర్లు దాఖలు చేయాలని హుకుం జారీ చేయడంతో రెగ్యులర్ కాంట్రాక్టర్లు మిన్నకుండి పోతున్నారు. టెండర్ పనులకు 10 నెలల కాలం పైగా బిల్లులు మంజూరు కాకపోవడంతో వారు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్య నేత అనుచర వర్గం బెదిరింపులకు పాల్పడటంపై ఒక కాంట్రాక్టర్ ఏకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. అతని నిర్వాకాలను లేఖ రూపంతో సాక్ష్యాధారాలతో సహా అందించారు. ఇటీవల ఓ టెండర్ పనులను చేయనీయకుండా అడ్డుపడిన వ్యవహారం చంద్రబాబు నాయుడు దష్టికి వెళ్లడంతో బదిలీపై వెళ్తున్న డిఈ అగ్రిమెంట్ చేసుకుని వర్క్ ఆర్డర్ ఇప్పించడానికి అంగీకారం తెలిపారు. అటు ముఖ్య నేత ఇటు పాలకవర్గం నేత వేరువేరు పార్టీలకు చెందిన వారు కావడం కూడా అభివద్ధి పనుల్లో ప్రతిష్టంభన నెలకొనేందుకు కారణం అవుతోంది. ఈ పరిస్థితుల్లో నగరాభివృద్ధి కుంటుపడుతూ ప్రజలకు సమస్యలను తెచ్చిపెడుతోంది. ముఖ్య నేతల నడుమ విభేదాలు ఇప్పట్లో సమసిపోయే పరిస్థితి కూడా కన్పించడం లేదు. దీంతో నగరాభివద్ధిపై పూర్తి స్థాయిలో నీలినీడలు కమ్ముకున్నాయనే భావన ప్రజల్లో వ్యక్తం అవుతోంది.

డ్రెయినేజీ పనుల్లో ఆధిపత్య పోరు..!

నార్పల టిడిపిలో రచ్చకెక్కిన వివాదం

పనులు చేస్తున్న చోట గుమిగూడిన జనం

ప్రజాశక్తి-నార్పల

నార్పల మండల కేంద్రంలో చేపట్టిన డ్రెయినేజీ పనులు అధికార పార్టీలో ఆధిపత్య పోరును మరోసారి బట్టబయలు చేశాయి. నార్పల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ గాంధీ సర్కిల్ నుంచి కుతలేరు వంతెన వరకు గత కొంతకాలంగా డ్రెయినేజీ నిర్మాణ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. కూతలేరు నూతన వంతెన నిర్మాణ సమయంలో డ్రెయినేజీ కాలువ నిర్మాణం కూడా పూర్తి చేస్తారని అందరూ అనుకున్నారు. ఎన్నికలు సమీపించడంతో ఎలాగైనా నూతన వంతెనను వినియోగంలోకి తేవాలన్న ఉద్దేశంతో అప్పటి వైసిపి ప్రజాప్రతినిధులు అధికారులు ఆగమేఘాలపై కూతలేరు వంతెనను ప్రారంభించారు. డ్రెయినేజీ కాలువ నిర్మాణ పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయి. ఇటీవల పాత బస్టాండ్ ఆవరణలో మురుగునీరు నిల్చి పాదాచారాలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నార్పలకు సరఫరా అయ్యే పంచాయితీ కొళాయి నీళ్లలో సైతం డ్రెయినేజీ నీరు కలిసే పరిస్థితి నెలకొంది. ఈ సమస్య తీవ్రం కావడంతో డ్రెయినేజీ నిర్మాణంపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించారు. శుక్రవారం ఉదయం బస్టాండ్ ఆవరణంలో డ్రెయినేజీ పనులు ప్రారంభం అయ్యాయి. ఈ పనుల ప్రారంభంపై అధికార పార్టీలో రెండు గ్రూపుల మధ్య ఆధిపత్యం నెలకొంది. రెండు గ్రూపుల నాయకులు పనులను తాము చేయాలంటే తాము చేయాలంటూ ఇద్దరు జెసిబిలతో అక్కడికొచ్చారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇరు గ్రూపు నేతల అనుచరులు పెద్ద సంఖ్యలో అక్కడికి రావడంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ స్తంభించింది. విషయం తెలుసుకున్న శింగనమల, బుక్కరాయసముద్రం సిఐలు కౌలుట్లయ్య, కరుణాకరన్‌లు పోలీసు సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. అక్కడ గుమిగూడిన జనాలను చెదరగొట్టారు. పోలీసుల పహారాలో ఒక గ్రూపుతో డ్రెయినేజీ పనులు ప్రారంభించారు. అయితే సాయంత్రానికి వారి చేత కూడా పనులను ఆపించారు. ఇలా ఆధిపత్య పోరు నడుమ సాగుతున్న ఈ పనులు పూర్తి స్థాయిలో జరుగుతాయా.. లేదా..! అన్న సందేహం వ్యక్తం అవుతున్నాయి.

మైనార్టీలకు అండగా ఉంటా : ఎమ్మెల్యే సురేంద్రబాబు

ముస్లిం పెద్దలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమిలినేని

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

మైనార్టీలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు హామీ ఇచ్చారు. ఎన్నికల హామీ మేరకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తరఫున ఆయన కుమారుడు అమిలినేని యశ్వంత్ చౌదరి ఇచ్చిన మాటను నెరవేర్చారు. ఈ క్రమంలో సొంత నిధులతో పట్టణంలోని బిలాల్ మసీదులో కమ్యూనిటీ శౌచాలయాలు(మరుగుదొడ్లు) నిర్మించారు. వాటిని శుక్రవారం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మైనార్టీలు టిడిపికి అండగా ఉన్నారని, వారికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ కన్వీనర్ శర్మాస్, నాయకులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

బ్రహ్మసముద్రం : మండలంలోని రాయలప్పదొడ్డి తండాకు చెందిన జ్యోతిబాయి శుక్రవారం మృతి చెందింది. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సూచనల మేరకు టిడిపి మండల కన్వీనర్ శ్రీరాములు రాయలప్పదొడ్డి గ్రామం వెళ్లి జ్యోతిబాయి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 25 వేలు అందజేశారు. ఆయన వెంట మాజీ ఎంపిపి మంజులవన్నూరు స్వామి, కొండాపురం సర్పంచి వనితా మల్లికార్జున, నాయకులు లింగన్న, రాము, ఓబులేష్ ఉన్నారు.

బాల్య వివాహాలు నేరం : ఆర్డీవో

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

బాల్య వివాహం చట్టరీత్యా నేరమని ఆర్డీవో వసంతబాబు తెలిపారు. పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో శుక్రవారం సిడిపిఒ లక్ష్మిప్రసన్న ఆధ్వర్యంలో కిశోరి వికాసంపై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆర్డీవోతో పాటు డీఎస్పీ రవిబాబు, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అధికారులు మాట్లాడుతూ బాల్య వివాహాల నివారణపై గ్రామ స్థాయిలో విస్తృతంగా ప్రచాచం చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐ నీలకంఠేశ్వర, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలో టిటిడి కళ్యాణమండపం, ఆర్‌టిఒ కార్యాలయం, దోబీఘాట్, శ్మశానవాటిక, తదితర వాటికి స్థలాల కోసం ఆర్డీవో వసంత బాబు కళ్యాణదుర్గం రెవెన్యూ గ్రామంలోని వివిధ సర్వే నంబర్లలో స్థలాలను పరిశీలించారు.

రెవెన్యూ సమస్యలపై ఆర్డీవో సమీక్ష

డివిజన్‌లోని అన్ని మండలాల తహశీల్దార్లు, డివిజినల్ సర్వేయర్లు, సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్లు, ఆఫీస్ సిబ్బందితో పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో వసంతబాబు సమీక్ష నిర్వహించారు. ఇందులో ల్యాండ్ అక్విజేషన్, సివిల్ సప్లైస్, రెవెన్యూ సదస్సులు, క్యాస్ట్ సర్వే, పెండింగ్ ఎపి సేవా సర్వీసెస్, తదితర అంశాలపై సమీక్షించారు.

రీ సర్వేకు సహకరించాలి

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండలంలో చేపడుతున్న రీ సర్వేకు అందరూ సహకరించాలని తహశీల్దార్ మునివేలు కోరారు. మండలంలోని కురువల్లి గ్రామంలో శుక్రవారం తహశీల్దార్ మునివేలు, సర్వేయర్ రవితేజ, వీఆర్వో రవి, సర్పంచి, ఎంపిటిసి, గ్రామస్తులతో కలిసి రీ సర్వేపై అవగాహన ర్యాలీ చేపట్టినట్లు తహశీల్దార్ తెలిపారు. రీ సర్వే తర్వాత చేర్పులు, కూర్పులు, మార్పులు చేయడానికి చాలా సమయం పడుతుందని, కావున రైతులు సహకరించి వారి హద్దులు, భూమి వివరాలు సర్వే సిబ్బందితో కలిసి రీ సర్వే చేయించుకోవాలని సూచించారు.

జిసిటిఎ క్యాలెండర్ ఆవిష్కరణ

కళ్యాణదుర్గం రూరల్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల సంఘం(జిసిటిఎ) క్యాలెండర్‌ను శుక్రవారం పట్టణంలోని ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.జయరామరెడ్డి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ అధ్యాపకుల సమస్యలపై సంఘాలు బాగా కృషి చేస్తున్నాయన్నారు. జిసిటిఎ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోనంకి శ్రీధర్ మాట్లాడుతూ అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు చాముండేశ్వరిదేవి, మౌనిక, సాయి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవి.శేషయ్య, అధ్యాపకులు శ్యామ్‌ప్రసాద్, శైలజరాణి, జ్యోష్ణ, ప్రభావతి, కవిత పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డా॥బాలా కుమారి

సావిత్రిబాయి ఆశయాలు కొనసాగిద్దాం

ఎస్ఎఫ్ఐ,ఐద్వా ఆధ్వర్యంలో నివాళి

ప్రజాశక్తి-అనంతపురం

మహిళా విద్యాభివృద్ధికి బాటలు వేసిన సావిత్రి బాయి పూలే ఆశయాలు కొనసాగించేలా నేటి విద్యార్థులు, యువత ముందుకు సాగాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. అనంతపురం నగరం ఎస్ఆర్.జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఐద్వా, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ బాలా కుమారి, ప్రముఖ రచయిత శశికళ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భవాని, ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీలకు స్వేచ్ఛ, సమానత్వం, గౌరవం లేని రోజుల్లో విద్య నేర్చుకుని, ఆవిద్యను పదిమందికి నేర్పించి స్త్రీలను ముందుకు నడిపిన దార్శనికురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. మహిళా విద్యాభివృద్ధికి పోరుసాగించిన యోధురాలన్నారు. ఎన్నో సామాజిక కార్యక్రమాలు, సాంఘిక విప్లవాలు జరిపిందన్నారు. ప్రజలను చైతన్యం వంతం చేస్తూ పోరు సాగించిన సావిత్రిబాయి పూలేకు భారతరత్న బిరుదులు ఇచ్చి గౌరవించాల్సిన పాలకులు గుర్తించకపోవడం విచారకరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్ధు, నగర అధ్యక్షుడు భీమేష్, ఐద్వా జిల్లా నాయకురాలు చంద్రిక, అశ్విని, నాయకులు సాయి, వీరు, అజయ్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

అనంతపురంలో వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ యూనియన్ నాయకులు, కార్మికులు

సమ్మెకాలం హామీలు అమలు చేయాల్సిందే..

మున్సిపల్ కార్మికుల ఆందోళనలు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 16 రోజుల పాటు చేసిన సమ్మె కాలంలో ఇచ్చిన హామీలకు వెంటనే అమలు చేయాలని మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణం, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగమణి, నాగేంద్రకుమార్, నగర ప్రధాన, కార్యదర్శులు వెంకటనారాయణ, ముర్తుజ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 16 రోజులపాటు చేసిన సమ్మె సందర్భంగా అప్పటి ప్రభుత్వం రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్, ఇంజినీరింగ్, ఎన్ఎంఆర్, అదనపు కార్మికులకు అనేక హామీలు ఇచ్చిందన్నారు. ముఖ్యంగా సరెండర్ లీవ్ అమౌంట్, డిఎలు, ఇంక్రిమెంట్లు, మెరుగైన పిఆర్‌సి, బకాయి కుట్టుకూళ్లు, ఎన్ఎంఆర్ కార్మికులకు బకాయి డిఎలు, ఇంక్రిమెంట్లు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే ఇంత వరకూ ఎలాంటి హామీ నెరవేర్చలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, జీవో 36 ప్రకారం వేతనాలు పెంచాలని, చనిపోయిన అవుట్‌సోర్సింగ్ కార్మికుల కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చులకు రూ.20వేలు, ఎక్స్‌గ్రేషియా, డెత్ బెనిఫిట్స్ కల్పించాలని, రిటైర్మెంట్ వయసు 62ఏళ్లకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, మెరుగైన 12వ పిఆర్‌సి, జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని, పరిముట్లు అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ఇపిఎఫ్, ఇఎస్ఐల్లో తప్పులను సవరించాలని, మస్టర్ పాయింట్ల వద్ద మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కమిషనర్ రామలింగేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా కోశాధికారి ఆదినారాయణ, నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎర్రిస్వామి, తిరుమలేష్, కోశాధికారి లక్ష్మీనరసమ్మ, ఇంజినీరింగ్ సెక్షన్ రాష్ట్ర కమిటీ సభ్యులు సంజీవరాయుడు, నగర అధ్యక్ష, కార్యదర్శులు ఓబుళపతి, మురళి, కోశాధికారి పోతలయ్య, లక్ష్మి, రెగ్యులర్ యూనియన్ నాయకులు ముత్తు, నారాయణస్వామి, ఆనంద్, కమిటీ సభ్యులు మరియమ్మ, శ్రీనివాసమూర్తి, పెన్నోబిలేసు, నల్లప్ప, జయరాం, నారాయణస్వామి, ఇమాంబి, కుమార్, శివ, ప్రభాకర్ మరియు తదితర కమిటీ సభ్యులు కార్మికులు పాల్గొనడం జరిగింది.

తాడిపత్రి : మున్సిపాలిటీల్లో విధులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు జిఒ ఎంఎస్ 36, ప్రకారం వేతనాల చెల్లించడంతోపాటు సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో తాడిపత్రి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు ఏళ్లగా కేవలం రూ.13వేల జీతంతో గడుపుతున్నారన్నారు. వీరికి 2018 సంవత్సరం వరకూ పారిశుధ్య కార్మికులతోపాటు సమానంగా జీతాలు చెల్లించారన్నారు. జీవో 36 ప్రకారం ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం కమిషనర్ శివరామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు డి.రామాంజనేయులు, జగన్మోహన్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఇంజనీరింగ్ సెక్షన్ అధ్యక్ష, కార్యదర్శులు జుబేర్ శ్రీరాములు, జిపి.ప్రసాద్, మహబూబ్‌బాషా, పారిశుధ్య కార్యదర్శి వన్నూరప్ప, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : జీవో 36 ప్రకారం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు ప్రభుత్వం వేతనాలు ఇవ్వాలని మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు ఎస్. రాజా, ఉపాధ్యక్షుడు ఎస్.మురళి డిమాండ్ చేశారు. మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు అనుబంధ సంస్థ మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను వర్తింపజేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. స్కిల్డ్, సెమీ స్కిల్డ్ జీతాలు అమలు చేయాలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ బి. జబ్బార్‌మియా, డిఇ హేమచంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగ కార్మికుల యూనియన్ ఉప కార్యదర్శి కె.ఆదినారాయణ, ఇ.నరసింహా, నాయకులు రాజ్‌కుమార్, ముత్యాలు, సాదిక్, శేఖర్, బాబా, రామకృష్ణ, మధు, మహేష్, ఓబిలేసు, పారిశుధ్య కార్మికుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె. సూర్యనారాయణ, ఎన్. రామాంజనేయులు ఉపాధ్యక్షుడు కె.మహేష్ సహాయ కార్యదర్శి టి.సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు జీవో 36 ప్రకారం కనీస వేతనం రూ.21వేలు ఇవ్వాలని, టిఎ, డిఎలను అమలు చేయాలని, మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు రెండు నెలలలోపు ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. వెంటనే ఆయా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వీరికి సిపిఎం ప్రాంతీయ కమిటీ సభ్యులు నాగరాజు, తిమ్మరాజు, మధు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుధ్య వర్కర్స్ యూనియన్ రాయదుర్గం అధ్యక్ష, కార్యదర్శులు తిప్పేస్వామి, మల్లేష్ కోశాధికారి రాము, ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తిప్పేరుద్ర, కార్మికులు రామాంజి, నగేష్, అల్లాప్రకాష్, తారానాయక్, రాము, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రిలో ధర్నా చేస్తున్న మున్సిపల్ యూనియన్ నాయకులు, కార్మికులు

రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

పట్టు చీరలను కొనుగోలు చేసి తిరిగి ఇంటికి వెళ్తున్న దంపతులు శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. వివరాల్లోకి వెళ్తే... కర్నూలు జిల్లా తుగ్గలి మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన దంపతులు రాజు, సుమలత వచ్చే మాసంలో వారి గ్రామంలో జరగనున్న దేవరకు పట్టుచీరలు కొనుగోలు చేసేందుకు యాడికికి కారులో వచ్చారు. చీరలను కొనుగోలు చేసిన అనంతరం సొంత గ్రామానికి వెళ్తుండగా పెద్దవడుగూరు మండలంలోని కిష్టిపాడు సమీపంలో ఉన్న 67వ జాతి రహదారిలో ఎదురుగా వచ్చిన బొలేరో వాహనం ఢీకొంది. దీంతో భార్యాభర్తలు ఇద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. విషయం తెలుసుకున్న బంధువులు అక్కడికి చేరుకుని మృతదేహాలపై పడి రోదించారు. ఎస్ఐ ఆంజనేయులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మృతిచెందిన భార్యాభర్తలు

సాగులో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు

జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ

ప్రజాశక్తి-ఉరవకొండ

వ్యవసాయ సాగులో రైతులు మెళకువలు పాటిస్తే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని మోపిడి గ్రామంలో రైతులు సాగు చేసిన వేరుశెనగ, పప్పుశనగ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వేరుశనగ పంటలో లద్దెపురుగు, ఎర్రగొంగళి పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని గమణించారు. నివారణకు క్వినాల్ ఫాస్ 2 మి.లి లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. పప్పుశెనగ పంటలో వేరుకుళ్లు, ఎండు తెగుళ్ల ఉధృతి ఎక్కువగా వ్యాపించిదని, నివారణకు వేసవి దుక్కిలో ట్రైకోడర్మవిరిడీని పశువుల ఎరువులో కలుపుకుని చల్లాలన్నారు. జొన్న పంటతో పంట మార్పిడి చేసుకోవాలని పంట మార్పిడి చేసుకోవడం ద్వారా ఆయా పంటలకు సోకే తెగులు నివారించడంతోపాటు అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మా పీడీ మద్దిలేటి, ఎడిఎలు శైలజాకుమారి, శ్రీనివాసులు, నారాయణనాయక్, మండల వ్యవసాయ అధికారి శుభకర్, ఎఇఒ భరత్, రైతు సేవాకేంద్రం సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పొలాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ

న్యాయవాది మృతికి కారణమైన వారిని శిక్షించాలి

డిఐజికి న్యాయవాదుల వినతి

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

లాయర్ శేషాద్రి మృతికి కారణమైన పోలీసు అధికారులను కఠినంగా శిక్షించాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. న్యాయవాదులు చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా 5వరోజు శుక్రవారం నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు నుంచి ప్రారంభమైన ర్యాలీ టవర్‌క్లాక్, సప్తగిరి సర్కిల్ మీదుగా డిఐజి కార్యాలయానికి చేరుకుని డిఐజీ షిమోసికి వినతిపత్రం సమర్పించారు. ఇందుకు స్పందించిన డిఐజి ఘటనపై సమగ్రమైన విచారణ చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గురుప్రసాద్, సీనియర్ న్యాయవాదులు నారాయణరెడ్డి, బాలకృష్ణ, గోవిందరాజులు, మల్లికార్జునశర్మ, రాజారెడ్డి, రాజన్న ప్రసాద్, పద్మజ, యమునా, తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న న్యాయవాదులు

భూ సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

ప్రజాశక్తి-శింగనమల

భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని పెరవలి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ రైతులు పొలాల దారి, భూములకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా గ్రామానికి చెందిన రైతు రాము మాట్లాడుతూ పూర్వకాలం నుంచి పొలాలకు వెళ్లే దారిని ఇటీవల ఓ రైతు మూసివేశాడని ఫిర్యాదు చేశారు. అలాగే గ్రామానికి సమీపంలో ఉన్న నక్కనూతి కుంటకు ఎత్తిపోతల ద్వారా నీరు అందిస్తే దాదాపు ఐదారు గ్రామాల్లోని భూగర్భజలాలు పెరగడంతో పాటు తాగునీటి సమస్యలు ఉండవని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్‌డిఒ కేశవనాయుడు, ప్రత్యేకాధికారి మల్లికార్జునుడు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ జహీర్ అస్లాం, తహశీల్దార్ సాకే బ్రహ్మయ్య, డిప్యూటీ తహశీల్దార్ పునీత్‌కుమార్, మండల సర్వేయర్ స్టీఫెన్ వరకుమార్, ఎండోమెంట్ అధికారి గుర్రప్ప, ఇఒఆర్‌డి వెంకటలక్ష్మి, టిడిపి మండల నాయకులు గోరంట్ల మారుతీనాయుడు, పుచ్చకాయల రాము, సర్పంచు రాజు, పంచాయతీ కార్యదర్శి చంద్రమౌళి, విఆర్ఒ రాముడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న తహశీల్దార్ బ్రహ్మయ్య, పక్కన ఆర్‌డిఒ కేశవనాయుడు, జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

రాప్తాడు : మండల కేంద్రంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తహశీల్దార్ విజయకుమారి ప్రజల నుంచి వినతపత్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కొండప్ప, సర్పంచు తిరుపాలు, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ చంద్రశేఖర్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రానీయొద్దు : మేయర్

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

నగర ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా త్వరితగతిన పైప్‌లైన్ మరమ్మతులను పూర్తి చేయాలని మేయర్ మహమ్మద్ వసీం ఆదేశించారు. శుక్రవారం చేపట్టిన పైప్‌లైన్ లీకేజీ మరమ్మతులను మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. మరమ్మతుల అనంతరం నీటి పరీక్షలు నిర్వహించి ప్రజలకు అందించాలన్నారు. వేసవి కాలంలో మోటార్లు కాలిపోతే స్టాండ్ బై మోటార్ ను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అధికారులు యుద్ధపాతిపదికన శుక్రవారం సాయంత్రానికి మరమ్మతులు పూర్తి చేశారు. శనివారం ఉదయం నుంచి యథాతథంగా మంచినీరు సరఫరా అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వాసంతిసాహిత్య, కొగటం విజయ భాస్కర్‌రెడ్డి, ఇన్‌ఛార్జి కమిషనర్ రామలింగేశ్వర్, కార్పొరేటర్లు అబుసాలేహా, సైఫుల్లా, కమల్‌భూషణ్, రహంతుల్లా, ఇఇ రాధాకృష్ణ, డిఇఇ నరసింహులు, ఎఇ రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న మేయర్ వసీం

యువత క్రీడల్లో రాణించాలి : ఎంపి అంబికా

ప్రజాశక్తి-అనంతపురం

యువతీ, యువకులు క్రీడల్లో రాణించాలని ఎంపి అంబికా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, అనంతపురం క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం, అనంతపురం ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి క్రీడా పోటీలను ఎంపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలను ప్రోత్సహించడం సంతోషకరమన్నారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించి రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కెయు రిజిస్ట్రార్ రమేష్‌బాబు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ జెస్సీ, నెహ్రూ యువ కేంద్రం ప్రోగ్రాం ఇన్‌ఛార్జి జి.శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి జీవన్‌కుమార్, ఎస్ఐ విజయ్‌కుమార్, రిఫరీలు దాదవలి, రాఘవేంద్ర, త్రిలోక్, సింహాద్రి, రాజారెడ్డి, ప్రగతి పథం యూత్ అసోసియేషన్ సభ్యులు అంబరీష్, ఆఫీస్ సిబ్బంది జయమారుతి, సాయినాథ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీలను సమర్థవంతంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-గుంతకల్లు రూరల్

మండల పరిధిలోని ఉపాధి హామీ పనులపైన జరుగుతున్న సామాజిక తనిఖీని సమర్థవంతంగా నిర్వహించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు బి. శ్రీనివాసులు కోరారు. ఈమేరకు సిపిఎం ఆధ్వర్యంలో రైతుసంఘం నాయకులు శుక్రవారం స్థానిక ఎంపిడిఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కష్ణమూర్తి జిల్లా ఉపాధ్యక్షులు బి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం పేదలకు ఒక వరంలా ఉందన్నారు. ఇలాంటి చట్టాన్ని కొంతమంది అవినీతి అక్రమాలకు పాల్పడుతూ యంత్రాలతో పనులు చేయిస్తూ కూలీల కడుపు కొడుతూ సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఇలాంటివి వాటిపై సమగ్రంగా సామాజిక తనిఖీ బృందం క్షేత్రస్థాయిలో పనులు దగ్గరికి వెళ్లి ప్రతి జాబ్‌కార్డులో పనులు చేసిన ప్రతి ఒక్కరినీ పేరుపేరునా విచారించి అవినీతి అక్రమాలను నిర్భయంగా బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మారుతీప్రసాద్, విద్యార్థి సంఘం నాయకులు వెంకీ, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.



ఎంపిడిఒతో మాట్లాడుతున్న సిపిఎం, రైతుసంఘం నాయకులు

ఒలింపియాడ్‌లో 'శ్రీచైతన్య' సత్తా

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురము రూరల్ పాములాయి శ్రీ చైతన్య ఇంగ్లీషు మీడియం పాఠశాలలో సివిల్స్ బ్యాచ్ విద్యార్థులు ఒలంపియాడ్‌లో సత్తా చాటాటి బహుమతులు సాధించినట్లు విద్యాసంస్థల ఎజిఎం సుబ్బారెడ్డి తెలిపారు. ఈమేరకు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శుక్రవారం కళాశాలలో అభినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కరీముల్లా, డీన్లు ఈశ్వర్‌రెడ్డి, గంగాధర్, చినబాబు, ప్రైమరీ ఇన్‌ఛార్జి వంశీప్రియ, యుసిఒ ఇన్‌ఛార్జిలు తారాదేవి, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

నాసా కిట్లు పంపిణీ

నాసా కిట్లు పొందిన నారాయణ పాఠశాల విద్యార్థులు

అనంతపురం : నగరంలోని పాపంపేట జొన్నా ఐరన్‌మార్ట్ సమీపంలో ఉన్న నారాయణ పాఠశాలలోని విద్యార్థులకు శుక్రవారం నాసా కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎజిఎం సుధాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాధానాయుడు, క్లస్టర్ ప్రిన్సిపాల్ నీలిమ, అకడమిక్ డీన్ గౌసియా, ఇన్‌ఛార్జి వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన డాక్టర్ అక్బర్

అనంతపురం : డాక్టర్ అక్బర్ ఐ ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ అక్బర్‌సాహెబ్ శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ వి.వినోద్‌కుమార్‌కు కలిశారు. నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అక్బర్ అనంతపురం జిల్లాలో ఇంతకు మునుపు పని చేసిన కలెక్టర్లు, వారితో తనకు ఉన్న అనుబంధంపై కలెక్టర్‌కు వివరించారు.

కలెక్టర్‌కు పుష్పం అందజేస్తున్న డాక్టర్ అక్బర్

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు : డీఎస్పీ

బెలుగుప్ప : మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని గుంతకల్లు డీఎస్పీ ఎ.శ్రీనివాసులు హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను డీఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్ఐ శివకు సూచించారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా మట్కా, పేకాట, కర్ణాటక మద్యం రవాణా, నాటు సారా తయారీపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తర్వాత ఎంపిపి పెద్దన్న, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున కలిసి డీఎస్పీని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది శైలు, రామదాసు, మల్లికార్జున, బాల నరసింహులు, రవిశంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పించాలని వినతి

శింగనమల : మండలం పరిధిలోని రాచేపల్లి వద్ద ఉన్న చెప్పుల తోళ్ల పరిశ్రమలో (లెడ్‌క్యాప్) శిక్షణ పొందిన వారికి ఉపాధి కల్పించాలని కెవిపిఎస్ నాయకులు కోరారు. ఈమేరకు శుక్రవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో చెప్పుల తోళ్ల పరిశ్రమ లెదర్ పార్క్ ఇండస్ట్రియల్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూతబడిన తోళ్ల పరిశ్రమను వెంటనే తెరిపించి శిక్షణ ఇవ్వడంతోపాటు ఇప్పటికే శిక్షణ పొందిన వారికి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎంఆర్‌పిఎస్ చిన్న ఆంజనేయులు, బాబు, పి.శ్రీనివాసులు, మేకల పెద్దన్న, పూజారి ఆదినారాయణ, ఓబులేసు, ఆదినారాయణ, రంగనాయకులు, పెద్దన్న, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు మినీగోకులాలు మంజూరు చేయాలి

పుట్లూరు : మండలంలోని అర్హులకు మినీగోకులాలు మంజూరు చేయాలని సర్పంచులు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి రాఘవరెడ్డి అధ్యక్షతన సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ మండలంలో మినీ గోకులాలు అర్హులకు ఇవ్వాలని కోరారు. ఈ కార్య క్రమంలో ప్రత్యేకాధికారి ఆంజనేయులు, ఎంపిడిఒ అలివేలమ్మ, డిప్యూటీ తహశీల్దార్ మల్లేష్ ప్రసాద్, మండల ఇంజినీర్ నరసింహారెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ ప్రవీణ్, ఎఒ కాత్యాయని, ఎఇఒ చెన్నకేశవులు, ఎపిఎం వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General Public is hereby informing that Smt. Shaik Dil Shad W/o Late Shaik Ameer Basha R/o H. No. 9/63/1, Anantapuramu District, approached my Clients Bank i.e Indusland Bank Ltd., Consumer Finance, Anantapuramu Branch with a Request to advance of Housing Loan by mortgaging her property described below:

DESECRIPITON AND LOCATION OF THE PROPERTY

All that he Part and parcel of the Sy. No.33-5, Ac.0.02 Cents, H.S 0.008, Plot No's 52 and 53, H.No. 9/63/1, Asst No. 3181Admeasuring 97. 16 Sq. Yards, Situated at Ananthapuramu Distcit, Ananthapuramu R.D. Ananthpuramu Rural S.R.D within Kakkalapalli Village Polam and Panchayat, and Bounded by East: Road, West: Road, Nort: Road, South: Plot No.36,37.

That on behalf of My client I caution the general public, if any person/ Institution, is having any objections, claims, interest for above property, intended person may contact the undersigned with relevant documentary proof substantiating his/her /their objections, claims and dispute et., within (5) days from the date this notice, failing which may client will proceed with transaction by accepting the above said property as security, as if there are no third party claims or objections in respect of above said property and thereafter no claims or objection will be entertained.

S.MADHU SUDHANA, Advocate
House No: 6-2-353, Kovur Nagar,
Ananthapuramu Town, Mobile No: 9490548819

ANANTAPURAMU MUNICIPAL CORPORATION

"e" Procurement - Tender Notice

1.	Tender Notice No.	234/2024-25/EE/TO to 258/2024-25/EE/TO/General Funds
2.	Scope of Work	Construction of CC Road & Drains, and Supply of Octagonal Poles in Anantapuramu Municipal Corporation
3.	No. of Works	25 Nos
4.	Estimate Cost Ranging	Rs.2.25 to 36.00 Lakhs

Note : The details of tender may be seen on e-procurement market Place available @ https //tender.apeprocurement.gov.in

Sd/- Commissioner
Municipal Corporation, Anantapuramu.

'అశ్వర్థం' బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దాం

తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-పెద్దపప్పూరు

మండలం పరిధిలోని చిన్నపప్పూరు గ్రామ సమీపంలో వెలసిన అశ్వర్థ నారాయణస్వామి, భవాని భీమలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దామని తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం అశ్వర్థ నారాయణస్వామి ప్రాంగణంలో ఉన్న కళ్యాణ మండపంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడూ కనీవిని ఎరుగని రీతిలో ఈసారి అశ్వర్థం నారాయణస్వామి ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దామన్నారు. ఇందులో భాగంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యంగా స్నానం ఆచరించేందుకు మహిళలు, పురుషులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే వాహనాలు పార్కింగ్, పారిశుధ్యం మెరుగు, తాగునీటి వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఎస్‌పి రవీంద్రారెడ్డి, చిత్తరంజన్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, శశిధర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెసి ప్రభాకర్‌రెడ్డి

హిందుస్థాన్ స్కౌట్స్, గైడ్స్ ప్రారంభం

గుత్తి : గేట్స్ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈమేరకు రాయలసీమ కన్వీనర్ వెంకట సుమంత్, స్కౌట్ మాస్టర్ చందు సాయి, జిల్లా కమిషనర్ కౌసల్య, తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్కౌటింగ్ అనేది యువకులకు శారీరక, మానసిక, ఆధ్యాత్మిక అభివృద్ధిలో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహులు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, ఏఓ ఇంతియాజ్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

రహదారి పనులు వేగవంతం చేయండి

ప్రజాశక్తి-శింగనమల

544డి జాతీయ రహదారి పనులను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ ఆదేశించారు. శుక్రవారం మండల పరిధిలోని కొర్రపాడు, శింగనమల క్రాస్, ముచ్చుకోట అటవీప్రాంతాల్లో చేపట్టిన రహదారి పనులను జెసి పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్‌హెచ్ 544డి పనులను ఎలాంటి ఆలస్యం కాకుండా సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, జాతీయ రహదారి అథారిటీ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్, క్షేత్రస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి-అనంతపురం రూరల్

ప్రజాశక్తి దినపత్రిక రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శుక్రవారం నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పత్రికా రంగంలో ప్రజాశక్తి పత్రిక ఉన్నతమైన విలువలతో వార్తలు సేకరిస్తుందన్నారు. అంతేగాకుండా ప్రజల పక్షాన నిలబడుతుందన్నారు. ఉన్నతమైన విలువలతో ఉన్న ప్రజాశక్తి దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి ఎడిషన్ మేనేజర్ వేణుగోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

పామిడి : ప్రజాశక్తి రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్, ఎంపిడిఒ, పంచాయతీ, హౌసింగ్ కార్యాలయాల్లో ఆయా శాఖ అధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా వార్తలు రాస్తూ ప్రజల మన్ననలను పొందుతున్న ఏకైక పత్రిక ప్రజాశక్తి అన్నారు. అలాంటి దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో పామిడి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ యుగంధర్, ఎంపిడిఒ తేజోష్ణ, పంచాయతీ సెక్రటరీ గోపాల్, హౌసింగ్ అధికారి మారుతి, టిడిపి సీనియర్ నాయకులు ప్రభాకర్‌చౌదరి, జనసేన మండలాధ్యక్షుడు ధనుంజయ పాల్గొన్నారు.

పామిడిలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సిఐ యుగంధర్

బుక్కరాయసముద్రం : ప్రజాశక్తి రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను తహశీల్దార్ పుణ్యవతి శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజాశక్తి పత్రిక విలువలతో కూడుకుంది అన్నారు. నిజాలను నిర్భయంగా రాస్తూ పాఠకులకు అందిస్తుందన్నారు. మంచి కథనాలు రాస్తూ విద్యార్థులు, యువతకు ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు.

బుక్కరాయసముద్రంలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తహశీల్దార్ పుణ్యవతి

21, 22న రాతిదూలం లాగుడు పోటీలు

పామిడి : మండల కేంద్రంలోని కొండూరు రోడ్డులో పెన్నానది ఒడ్డున ఉన్న అంకాలమ్మ, కుంటమ్మ ఆలయంలో ఈనెల 21, 22వతేదీల్లో రాతిదూలం లాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు ప్రధాన అర్చకులు పూజారి నాగన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంకాలమ్మ, కుంటమ్మ జాతరను పురస్కరించుకుని దాతల సహకారంతో రాతిదూలం పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

జాతీయ పోటీలకు బుక్కరాయసముద్రం విద్యార్థి

బుక్కరాయసముద్రం : స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్-17 సాఫ్ట్‌బాల్ జాతీయ స్థాయి పోటీలకు బుక్కరాయసముద్రం విద్యార్థి ఎన్.చరణ్ తేజ శుక్రవారం బయలుదేరి వెళ్లాడు. ఈనెల 5 నుంచి 9వతేదీ వరకూ మహారాష్ట్రలోని జలగావ్‌లో జరిగే జాతీయ పోటీల్లో చరణ్‌తేజ పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసుంధర, పీడీలు గోపాల్‌రెడ్డి, లలితమ్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

రెగ్యులర్ వీసీలను నియమించాలి

అనంతపురం : ఎస్‌కెయు, జెఎన్‌టియు వర్సిటీలకు పూర్తిస్థాయిలో వైస్ ఛాన్సలర్లను నియమించాలని ఎపి స్టూడెంట్ జెఏసి జిల్లా అధ్యక్షులు అమర్‌యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై 8 నెలలు కావస్తున్నా విసిలను నియమించకపోవడం నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమన్నారు. ఇన్‌ఛార్జి విసిల వల్ల వర్సిటీలో పాలన కుంటుపడుతోందన్నారు. కావున వెంటనే ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి రాష్ట్రంలోని అన్ని వర్సిటీలకు విసిలను నియమించాలని కోరారు.

బకాయి డిఎలు చెల్లించాలి : ఎస్‌టియు

అనంతపురం : ఉపాధ్యాయులకు బకాయి ఉన్న డిఎలు చెల్లించాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు ఎన్.రమణారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దపప్పూరు మండలం ముచ్చుకోట, అమలదిన్నె, పెద్దపప్పూరు, గార్లదిన్నె, వరదాయపల్లి, సోమనపల్లి, చాగల్లు, తబ్జుల ప్రాథమిక పాఠశాలల్లో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజనేయులు, రాష్ట్ర కార్యదర్శి కె.చంద్రశేఖర్, జిల్లా నాయకులు శివచంద్రప్రసాద్, మండల నాయకులు ఓబులేసు, ఆదినారాయణ, నరసింహారెడ్డి, పరమేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఎంపిడిఒను కలిసిన జనసేన నేతలు

పామిడి : మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ తేజోష్నను మండల జనసేన నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి గోపాల్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు వేణుగోపాల్, జగదీష్, శ్రీనివాసులు, పెన్న ఓబులేసు,లాలూ స్వామి, సిద్దయ్య, మురళి, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

శాస్త్ర సాంకేతిక రంగాల్లో అవకాశాలు అపారం

అనంతపురం : శాస్త్ర సాంకేతిక రంగాలు, పరిశ్రమల్లో అపార అవకాశాలు ఉన్నాయని ప్రముఖ నిపుణులు వివిఎస్.ప్రసాద్ అన్నారు. శుక్రవారం నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో 'శాస్త్ర సాంకేతిక రంగాల్లోని అవకాశాలు, కావాల్సిన నైపుణ్యాలు' అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలు, పరిశ్రమల్లో ఉన్న అపార అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పిపద్మశ్రీ, వైస్ ప్రిన్సిపల్ ఎ.శశాంక్‌మౌళి, ఫిజిక్స్ విభాగాధిపతి ఖాన్, ఎల్రక్టానిక్స్ విభాగాధిపతి మధుసూదన్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

గుత్తి : మున్సిపాలిటీ పరిధిలోని 10, 11వ వార్డుల్లో నెలకొన్న తాగునీటి సమస్యను శుక్రవారం మున్సిపల్ అధికారులు పరిష్కరించారు. ఆయా వార్డుల్లో తాగునీటి పైపులైను విస్తరించేందుకు పనులు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ బి.జబ్బార్ మియా,డిఇఇ హేమచంద్ర,ఎఇ హరి కిరణ్, కౌన్సిలర్ బుసా రూపావతి,ఫారూఖ్, వైసిపి పట్టణ కన్వీనర్ డి.హుస్సేన్ పీరా, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఎంకే.చౌదరి పర్యవేక్షణలో నూతన పైపులైన్లు ఏర్పాటు చేసి తాగునీటిని కొళాయిల ద్వారా సరఫరా చేశారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

సావిత్రిబాయి పూలేకు నివాళి

గుంతకల్లులో నివాళులర్పిస్తున్న ఐద్వా మహిళలు

ప్రజాశక్తి-రాయదుర్గం

సావిత్రిబాయి పూలే వంటి గొప్ప సంఘ సంస్కర్త జననంతో దేశంలో బాలికా విద్యకు అంకురార్పణ జరిగిందని విప్ కాలవ శ్రీనివాసులు అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం సావిత్రిబాయి పూలే 'సత్య సోధక సమాజ్' ఏర్పాటు చేశారన్నారు. బాలికలు, మహిళల విద్య కోసం అప్పట్లో ఆమె అనేక అవమానాలు ఎదుర్కొన్నారన్నారు. బాలిక విద్య అంటే నచ్చని వారు ఆమె చదువు చెప్పడానికి వెళితే ఆమెపై బురద వేయడం, రాళ్లు వేసి అవమానించడం, దుర్భాషలాడటం చేసేవారని గుర్తు చేశారు. అలాంటి ఎన్నో అవమానాలను ఆమె భరిస్తూ బాలిక విద్యను ఓ సామాజిక బాధ్యతగా తీసుకుని పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని జయప్రద, మున్సిపల్ వార్డు సభ్యురాలు ప్రశాంతి, మాజీ సభ్యురాలు భారతి, టిడిపి పట్టణ అధ్యక్షుడు నాగరాజు, డి.హీరేహాల్ మండల కన్వీనర్ హనుమంతురెడ్డి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పురుషోత్తం, పాఠశాల కమిటీ ప్రతినిధులు, ఉపాధ్యాయినులు, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం : సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని శుక్రవారం నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి భర్త అడుగుజాడల్లో నడిచి, సామాజిక న్యాయం, అణగారిన వర్గాలు, మహిళల హక్కుల సాధన కోసం సావిత్రి చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆమె అడుగుజాడల్లో నడుద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రామచంద్రారెడ్డి, ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకటసుబ్బయ్య, పరిపాలనాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అలాగే ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ ఎవల్యేషన్ రమణ, ఎస్‌కెయు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ లోకేష్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

నగరంలోని టిడిపి కార్యాలయంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడుయాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, ముంటిమడుగు కేశవరెడ్డి, తలారి ఆదినారాయణ, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, శ్రీనివాసులుచౌదరి, సరిపూటి కృష్ణకుమార్, కురుబ నారాయణస్వామి, సిరిసెల రాంబాబు, నారాయణస్వామి యాదవ్, చెరుకూరి గొర్ల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు : పట్టణంలోని సిఐటియు కాలనీలో ఐద్వా మహిళా సంఘం, డివైఎఫ్ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు జ్యోతి, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సురేంద్ర మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త, ఉద్యమశీలి అన్నారు. భర్త జ్యోతి రావు పూలేతో కలిసి పూణేలో అణచివేతకు గురవుతున్న బాలికల కోసం పాఠశాలలను ప్రారంభించారన్నారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు సుగుణ, షాకీరా, అమృతాబాయి, సరోజా, గోవిందమ్మ, శోభ, లక్ష్మీ, సరస్వతి, జయమ్మ, డివైఎఫ్ఐ నాయకులు సూరి, మంజునాథ్, నాగరాజు, రవి, సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : బుక్కరాసముద్రం మండల పరిధిలోని రోటరీపురం సమీపంలో ఉన్న శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అటానమస్) ఇంజనీరింగ్ కళాశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి అసోసియేట్ ఆఫీసర్ సుమిత, ఎస్ఆర్ఐటి విమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. వినత, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : మండల పరిధిలోని చిత్రచేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయురాళ్లు విజయలక్ష్మి, విజయ, మేరీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మధుసూదనరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం : ఎస్‌కెయు ఇంజరింగ్ కళాశాలలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ వెంకట నాయుడు, రిజిస్ట్రార్ రమేష్‌బాబు, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.రామచంద్ర, పరీక్షల విభాగం లోకేష్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ సొమశేఖర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ తిమ్మప్ప, పిఆర్ఓ కె.రామ్‌గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : దేశంలో మొదటి ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని గుత్తిలోని పెన్షనర్ల భవనంలో చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎపి రాష్ట్ర పెన్షనర్ల సంఘం తాలూకా ఉపాధ్యక్షులు స్వర్ణాంబ, అదనపు కార్యదర్శి జన్నే కుళ్లాయిబాబు, తాలూకా కోశాధికారి ఫక్రుద్దీన్ నాయకులు నారాయణరెడ్డి, విజయలక్ష్మి, కమలమ్మ, షేక్షావలి,శామ్యూల్, చెన్నారెడ్డి, గోవిందప్ప, మద్దిలేటి, సంపత్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే గుత్తి ఆర్ఎస్ లో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో సమాచారకర్త కెఎం.రంగనాయకులు, కౌన్సిలర్ వి.వరదరాజులు, బేతాపల్లి సర్పంచి చిన్న ఆంజనేయులు, జిఎం.బాషా, వెంకీ, బీఎస్పీ నాయకుడు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురం : ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల సంఘం (జిసిటిఎ) రూపొందించిన క్యాలెండర్‌ను ఎంపి అంబికా లక్ష్మీనారాయణ శుక్రవారం ఎంపి నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిసిటిఎ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోనంకి శ్రీధర్, కార్యదర్శి ఎం.బాలాజీనాయక్, జోనల్ ఇసి సభ్యులు అచ్యుతానంద్, నాగభూషణం, అంకే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

ఉరవకొండ : కందిపంటను సాగు చేసిన రైతులు దళారులను నమ్మి మోసపోకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీసం మద్దతు ధరకు విక్రయించుకోవాలని విడపనకల్ మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని వేల్పుమడుగులో రైతు సేవాకేంద్రాన్ని సందర్శించి పలు రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం కంది పంట కోతలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కంది పంటను కోసిన రైతులు దళారులను నమ్మి మోసపోకూడదని సూచించారు. ఎందుకంటే ప్రభుత్వం రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించడంతోపాటు కనీస మద్దతు ధర రూ.7,750 కొంటోందన్నారు. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ రాఘవేంద్ర, రైతు సేవాకేంద్రం సిబ్బంది కుళ్లాయినాయక్, వెటర్నరీ అసిస్టెంట్ మహేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్'ను అమలు చేయాలి

ప్రజాశక్తి-తాడిపత్రి

ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఆర్అండ్‌బి బంగ్లాలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి.రంగయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన సూపర్ సిక్స్ పథకాలను ఆరునెలలు అవుతున్నా అమలు చేయడకపోవడం బాధాకరమన్నారు. వెంటనే కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు పెద్దవడుగూరు సూర్యనారాయణరెడ్డి, కేశవరెడ్డి, సంతోష్, చిరంజీవియాదవ్, నాగ రంగయ్య, రజక వృత్తిదారుల సమైక్య సంఘం అధ్యక్షుడు శ్రీరాములు, రైతుసంఘం నాయకులు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

బాలికల భవిష్యత్తుకు బాటలు వేద్దాం

ప్రజాశక్తి-గుంతకల్లు

బాలికలకు బంగారు భవిష్యత్తును అందిద్దామని ఐసిడిఎస్ గుత్తి ప్రాజెక్టు అధికారిణి ఢిల్లీశ్వరి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని పాత గుంతకల్లు వాల్మీకి కళ్యాణ మండపంలో కిశోరి వికాస్ కార్యక్రమంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కిషోరి బాలికలకు సరైన విజ్ఞానాన్ని అందించి వారు జీవితంలో అన్నివిధాలుగా ఎదిగేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి నాగభూషణం, ఎపిఎం గుణశ్యామ్, మెప్మా టౌన్ ప్లానింగ్ అధికారి మోహన్, గ్రేడ్ వన్ సూపర్‌వైజర్లు శ్రీదేవి, పుష్పావతి, సూపర్‌వైజర్లు కృష్ణవేణి, షాహిదా, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : ఆడపిల్లల్ని చదివించే బాధ్యత మనందరిపై ఉందని ఐసిడిఎస్ సిడిపిఒ ఉమా శంకరమ్మ సూచించారు. శుక్రవారం కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో కిశోరి బాలికల వికాస్ కార్యక్రమంపై శిక్షణఇచ్చారు. ఇందులో భాగంగా బాలికల భవిష్యత్తు, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి వెంకటలక్ష్మి, ఎపిఎం వన్నూరప్ప, అంగన్వాడీ సూపర్‌వైజర్ పి.ఉమాదేవి, జ్యోతి, ధనలక్ష్మి, రామాంజినమ్మ పాల్గొన్నారు.

గుత్తి : బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ బి. జబ్బార్ మియా, సీఐ బి. వెంకటేశ్వర్లు, డాక్టర్ రమ్య తేజ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో శుక్రవారం సిడిపిఒ ఎస్.ఢిల్లేశ్వరి అధ్యక్షతన కిషోర్ వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు ప్రసన్నకుమారి, జయకుమార్, వెంకటేశ్వరరావు, బాలాజీ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు నాగేశ్వరి, గౌరీ, అంగన్వాడీ, తదితరులు పాల్గొన్నారు.

'కిశోరి వికాసం'పై శిక్షణలో వక్తలు

పామిడిలో మాట్లాడుతున్న వక్తలు

పామిడి : మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం కిశోర్ వికాస్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మండల వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, జిఎంఎస్కెఎస్, వెల్ఫేర్, అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వికాసం పోస్టర్లను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ తేజోష్న, జూనియర్ కళాశాల లెక్చరర్ రాజ్యలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు చక్రపాణి, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీరామిరెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీనారాయణమ్మ, రామలక్ష్మి, ఎపిఎం నల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

యల్లనూరు : మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలికల కిషోర వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వాసుదేవరెడ్డి, ఐసిడిఎస్ తాడిపత్రి క్లస్టర్ సిడిపిఒ భారతి, ఎఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.